RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 78 | ఆదివారం 19 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



భారత అంతరిక్ష రంగంలో కొత్త చరిత్ర..

## 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్( రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లైంది. వాస్తవానికి నేడు ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది.

వార్త 2లో

దేశ అంతరిక్ష కలలకు చిరునామాగా

# తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి



హైదాబాద్,

**భారత్ తొలి ప్రైవేట్ అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. 'హైదరాబాద్ రైజింగ్.. తెలంగాణ రైజింగ్' అంటూ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్ తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1' విజయవంతమైన ప్రయోగమన్నారు.**

శ్రీహరికోట నుంచి విక్రమ్-1 నింగిలోకి దూసుకెళ్లిందని, హైదరాబాద్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ఘన విజయం సాధిం చిందని తెలిపారు. భారత అంతరిక్ష రంగం మరో చారిత్రక మైలురా యిని చేరుకుందన్నారు.దేశ అం తరిక్ష కలలకు చిరునామాగా తెలం గాణ నిలిచిందని సీఎం అన్నారు. హైదరాబాద్ ఇన్నోవేషన్ శక్తికి ప్రపంచ వేదికపై గుర్తింపు లభిం చిందని తెలిపారు. ఈ సందర్భంగా స్కైరూట్ బృందానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. విక్రమ్-1.. ప్రైవేట్ స్పేస్ రంగంలో భారత్ సత్తా చాటిందని కొనియాడారు. భవిష్యత్తు అంతరిక్ష ప్రయాణాలకు తెలంగాణ నుంచి బలమైన అడుగు పడిందని ఎక్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.



చరిత్ర సృష్టించిన విక్రమ్-1..

## స్కైరూట్ బృందాన్ని ప్రశంసించిన ప్రధాని

భారత తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు.



ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో

## అరుదైన రికార్డు.. టికెట్ ధర రూ. 27 లక్షలు!

బండి సంజయ్, ఈటల

## మధ్య కుదిరిన సయోధ్య



తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు.వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు.



సీజేపీ వ్యవస్థాపకుడు

## అభిజీత్ దీప్కేపై దాడి.. సిరా లాంటి ద్రవం చల్లిన మహిళ..

కాక్రోచ్ జనతా పార్టీ (జజీూ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై సిరా లాంటి ద్రవంతో ఓ మహిళ దాడి చేసింది. జంతర్ మంతర్ వద్ద దీప్కే తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించి ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది. గుర్తుతెలియని మహిళ వారి సమావేశంలోకి ప్రవేశించి అతనిపై దాడికి పాల్పడింది.

ఆయిల్ పామ్ రైతుల కోసం

## దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలి

హైదరాబాద్,

కేంద్రంపై సంయుక్త ఒత్తిడికి దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ మంత్రులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఆయిల్ పామ్ రైతుల కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని కోరారు. ప్రధాని మోదీని కలిసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలు వినిపిద్దామన్నారు. ఆయిల్ పామ్‌కు కనీస హామీ ధర రూ.25 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. లేదంటే క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పునరుద్ధరించాలన్నారు.దిగుమతి సుంకాల తగ్గింపుతో రైతులకు భారీ నష్టం వాటిల్లుతోందని మంత్రి తెలిపారు. దేశ ఆయిల్ పామ్ సాగులో 75 శాతం వాటా దక్షిణాది రాష్ట్రాలదే అని చెప్పుకొచ్చారు. రైతులకు స్థిర ఆదాయం కోసం కేంద్రం తక్షణ జోక్యం అవసరమన్నారు. వంటనూనెల స్వయం సమృద్ధి లక్ష్యానికి రైతుల రక్షణ కీలకమన్నారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలు కలిసిరావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.





ఇప్పటిదాకా ఒక లెక్క..

## ఇక నుంచి మరో లెక్క..

కాంగ్రెస్ మోసం చేసిన చోటే యువ సంగ్రామ సదస్సును ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు(శనివారం) సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

బిజెపి పార్టీ బలోపేతం పై

## దృష్టి సారించాలి: ఎంపి లక్ష్మణ్

ప్రజలకు కాంగ్రెస్ పై కోపం ఉందని, బిఆర్ఎస్ పై నమ్మకం లేదని బిజెపి ఎంపి లక్ష్మణ్ తెలిపారు. బిజెపిలో కీలక నేతల మధ్య విభేదాలపై అధిష్టానం దృష్టి పెట్టిందని అన్నారు.



# చరిత్ర సృష్టించిన విక్రమ్-1.. స్కైరూట్ బృందాన్ని ప్రశంసించిన ప్రధాని

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత తొలి ప్రైవేటు అంతరిక్ష ప్రయోగం 'విక్రమ్-1' విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రయోగం విజయవంతమైన వెంటనే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ బృందంతో ఫోన్‌లో మాట్లాడి, వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు మోదీ. ఈ ప్రయోగాన్ని తాను ప్రత్యక్షంగా వీక్షించినట్టు చెప్పిన ఆయన.. ఈ ఘనత దేశానికి గొప్ప విజయమని అభివర్ణించారు. భారత అంతరిక్ష ప్రయాణంలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు.'ప్రయోగాన్ని నేను ప్రత్యక్షంగా వీక్షించాను. దీని వెనుక ఎందరో యువ ఇంజినీర్ల శ్రమ దాగుంది. మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు. ఇది ఆరంభం మాత్రమే. ఈ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి' అని స్కైరూట్ టీమ్‌ను ప్రోత్సహించారు మోదీ. ఈ సందర్భంగా స్కైరూట్ ఏరోస్పేస్ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం త్వరలో తనను కలవాలని ఫోన్ ద్వారా ఆహ్వానించారు.అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఈ ప్రయోగం ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అభిప్రాయపడ్డారు. 'అంతరిక్ష రంగంలోనూ భారత్ ఆత్మనిర్భర్‌గా ఎదగగలదని మీరు ప్రపంచానికి నిరూపించారు' అని ప్రధాని కొనియాడారు. 'విక్రమ్-1'లో తన 'వందేమాతరం' సందేశంతో కూడిన కార్డును కూడా పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన శుభాకాంక్షలు సహా ఆ సందేశం కూడా అంతరిక్షంలోకి చేరడం గర్వకారణమన్నారు. 'ఈ ప్రయోగం ద్వారా 'వందేమాతరం' సందేశం మరింత ఉన్నత స్థాయికి చేరి అంతరిక్షంలోనూ మార్మోగింది' అని మోదీ వ్యాఖ్యానించారు.శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన 'విక్రమ్-1' రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. నిర్ణీత సమయం కంటే 35 నిమిషాలు ఆలస్యంగా ప్రయోగం చేపట్టినప్పటికీ.. అన్ని దశలను విజయవంతంగా పూర్తి చేయడంతో భారత ప్రైవేటు అంతరిక్ష రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఈ తొలి కక్ష్య ప్రయోగంలో గ్రహ్ స్పేస్, కాస్మోసర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థల సాంకేతిక పేలోడ్‌లు సహా స్కైరూట్ రూపొందించిన స్కోప్ ప్లాట్‌ఫామ్‌నూ పరీక్షించారు. అలాగే 'కాస్మిక్ బ్లూమ్' పేరిట ల్యాబ్‌లో తయారైన వజ్రం, భారత శాస్త్రవేత్తలకు అంకితమైన సూక్ష్మ కళాఖండం, రాకెట్ నిర్మాణంలో పాల్గొన్న ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల సంతకాలతో కూడిన ప్రత్యేక పేలోడ్‌లనూ కక్ష్యలోకి పంపారు.

# భారత అంతరిక్ష రంగంలో కొత్త చరిత్ర..

# 'విక్రమ్-1' ప్రయోగం విజయవంతం



ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త అధ్యాయం ప్రారంభమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రైవేట్ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్( రూపొందించిన 'విక్రమ్-1' రాకెట్ శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం మధ్యాహ్నం 12:05 గంటలకు చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైంది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోని అంతరిక్ష కార్యక్రమాలు సహా భారత ప్రైవేటు రంగం కూడా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపగల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటినట్లైంది. వాస్తవానికి నేడు ఉదయం 11.30 గంటలకు ప్రయోగం జరగాల్సి ఉండగా సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగానికి స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఆ తర్వాత శాస్త్రవేత్తలు పరిశీలనలు చేపట్టి ఇంధన ప్రక్రియలో తలెత్తిన సమస్యను గుర్తించి సరిచేశారు. 35 నిమిషాల తర్వాత రాకెట్‌ను ప్రయోగించారు.ఈ రాకెట్.. సాంకేతిక పేలోడ్‌లు సహా ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసి పంపిన ప్రత్యేక పోస్ట్‌కార్డును అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. వీటితో పాటు కాస్మోస్ డైమండ్స్ సంస్థ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' ఆర్ట్‌వర్క్, విక్రమ్-1 రాకెట్ సూక్ష్మ ప్రతిరూపాన్నీ నింగిలోకి పంపారు. దీనిపై సర్ సీవీ రామన్, విక్రమ్ సారాభాయ్, ఏపీజే అబ్దుల్ కలాం వంటి ప్రముఖుల సూక్ష్మరూపాలను చెక్కారు. అంతేకాకుండా.. ఈ ప్రయోగం విజయవంతం కావాలని కాంక్షిస్తూ స్కైరూట్ టీమ్ సహా ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు, ఇతరులు పంపిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులనూ ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో భద్రపరిచారు.స్కైరూట్ సంస్థ 'మిషన్ ఆగమన్' పేరిట ఈ ప్రయోగం చేపట్టింది. భారత ప్రైవేట్ అంతరిక్ష రంగం ఆర్బిటాల్ ప్రయోగాల యుగంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ మిషన్‌కు ఆ పేరు పెట్టింది. విక్రమ్-1 ద్వారా గ్రహ్‌స్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్‌డ్ సంస్థలకు చెందిన టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ పేలోడ్‌లు సహా స్కైరూట్‌కు చెందిన 'స్కోప్'ను కూడా అంతరిక్షంలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా రాకెట్‌లోని ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును అంతరిక్ష ప్రయాణంలో పరీక్షించి తద్వారా కీలక సమాచారం రాబట్టనున్నారు. దీంతో రానున్న కాలంలో వాణిజ్య ప్రయోగాల అవసరాలకు సాంకేతిక సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడమే లక్ష్యంగా స్కైరూట్ ముందడుగేస్తోంది.ఇక.. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తులో రూపొందిన విక్రమ్-1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో తయారైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు చిన్న ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లోఎర్త్ ఆర్బిట్(రాజూా)లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 2022లో విక్రమ్-ఎస్ ద్వారా తొలి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి పంపిన స్కైరూట్.. ఇప్పుడు విక్రమ్-1తో తొలి దేశీయ ప్రైవేట్ ఆర్బిటాల్ ప్రయోగం చేపట్టింది.ఈ ప్రయోగాన్ని ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రత్యక్షంగా వీక్షించారు. కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటకు వెళ్లిన లోకేశ్.. ఇస్రో గ్యాలరీ నుంచి 'విక్రమ్-1' ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిఫా ప్రపంచకప్ చరిత్రలో అరుదైన రికార్డు.. టికెట్ ధర రూ. 27 లక్షలు!

స్పోర్ట్స్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నీ తుది దశకు చేరుకుంది. రేపు(ఆదివారం)స్పెయిన్, అర్జెంటీనా మధ్య తుది పోరు జరగనుంది. న్యూయార్క్‌లోని ప్రముఖ 'మెట్‌లైఫ్ స్టేడియం' వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌ను చూసేందుకు ఫుట్ బాల్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరికొన్ని గంటల్లో విజేత ఎవరో తేలనుంది. ఇది ఇలా ఉంటే.. ఇప్పటికే పలు రికార్డులు సృష్టించిన ఫిఫా ప్రపంచ కప్ 2026 మరో రికార్డును తన ఖాతాలో వేసుకుంది. ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ ధర ఏకంగా రూ.27 లక్షలు పలికింది. ఇది ఫిఫా ప్రపంచ కప్ చరిత్రలోనే అత్యధిక ధర కావడం విశేషం.ఓ స్పోర్ట్స్ మీడియా నివేదిక ప్రకారం.. ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించిన అత్యున్నత శ్రేణి (హాస్పిటాలిటీ) టికెట్ ధర ఏకంగా రూ. 27 లక్షలు పలుకుతోంది. ఈ ప్రీమియం హాస్పిటాలిటీ ప్యాకేజీలు కేవలం మ్యాచ్ వీక్షణకే పరిమితం కావు. విదేశీ వీఐపీలు, కార్పొరేట్ దిగ్గజాలను ఆకర్షించేలా స్టేడియంలో ప్రత్యేక విలాసవంతమైన లాంజ్‌లు, ఫైన్ డైనింగ్, విభిన్న లగ్జరీ సేవలను ఫిఫా అందిస్తోంది. అయితే, ఇది కేవలం వీఐపీ ప్యాకేజీ ధర మాత్రమేనని, సామాన్య అభిమానుల కోసం అందుబాటులో ఉండే సాధారణ మ్యాచ్ టికెట్ల ధరలు దీనికంటే చాలా తక్కువగా ఉంటాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.అమెరికా క్రీడా చరిత్రలో ఇప్పటివరకు అత్యంత ఖరీదైన ఈవెంట్‌గా 2024 లో జరిగిన 'సూపర్ బౌల్' (శాన్ ఫ్రాన్సిస్కో 49వతీం వర్సెస్ కాన్సాస్ సిటీ చీఫ్స్) నిలిచింది. అప్పట్లో దీని సగటు టికెట్ ధర రూ. 9.6 లక్షలుగా నమోదైంది. ఇప్పుడు ఫిఫా ఫైనల్ టికెట్ ధర ఆ రికార్డును దాదాపు మూడు రెట్లు అధిగమించి సరికొత్త సంచలనం సృష్టించింది. ఇదే సమయంలో ఈ ఫైనల్ మ్యాచ్ లీస్ట్ టికెట్ ధర 6,943 డాలర్లు(సుమారు రూ.6 లక్షలు)గా ఉంది. ఈ భారీ ధరలపై క్రీడా అభిమానుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అత్యంత చౌకైన సాధారణ టికెట్ల ధరలు కూడా సాధారణ ప్రజల బడ్జెట్‌కు మించిపోతున్నాయి. దీంతో అంతర్జాతీయంగా జరిగే క్రీడా ఈవెంట్లు సామాన్యుడికి అందని ద్రాక్షగా మారనున్నాయనే చర్చ మొదలైంది. కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం పెరిగి, నిజమైన క్రీడాభిమానులు స్టేడియాలకు దూరం కావలసి వస్తోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బండి సంజయ్, ఈటల మధ్య కుదిరిన సయోధ్య

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: తెలంగాణలో అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్న బీజేపీ.. ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే నేతల మధ్య విభేదాలను తొలగించి.. అందరినీ ఒక తాటిపైకి తీసుకురావాలని ప్లాన్ చేస్తోంది. ఎంతో కాలంగా విభేదాలతో ఎడమొహం పెడమొహంగా ఉంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మధ్య సయోధ్య కుదిర్చారు.వీరిద్దరి మధ్య రాజీ కుదిర్చేందుకు రంగంలోకి దిగిన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్.. నేడు ఈటల రాజేందర్, బండి సంజయ్‌తో సమావేశం నిర్వహించారు. ఎంపీ లక్ష్మణ్ నివాసం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఈటల, బండి మధ్య రాజీ కుదిర్చారు. విభేదాలు పక్కనపెట్టి.. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలని ఇద్దరు నేతలకు అభయ్ పాటిల్ దిశానిర్దేశం చేశారు.భేటీ అనంతరం మీడియా ముందుకు బీజేపీ నేతలు.. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చేది బీజేపీనే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ తీరుతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందంటూ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక చొరవ చూపారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి మరో లెక్క..

## రేవంత్‌కు కేటీఆర్ వార్నింగ్

సరూర్‌నగర్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ మోసం చేసిన చోటే యువ సంగ్రామ సదస్సును ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈరోజు(శనివారం) సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంగ్రామ సదస్సుకు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. నెత్తురుడికిన యువత జంగ్ సైరన్ మోగిస్తోందన్నారు. యువత కదం తొక్కితే ఉద్యమాలు ఉప్పెనలయ్యాయని గుర్తు చేశారు. రేపటి తెలంగాణ నిర్మాతలు ఈ యువతే అని చెప్పుకొచ్చారు. మోసం చేసిన వారికి బుద్ధి చెప్పడానికే సమావేశం పెట్టినట్లు తెలిపారు. సరూర్‌నగర్ స్టేడియం సాక్షిగా యువతను కాంగ్రెస్ దగా చేసిందని విమర్శించారు. ఢిల్లీ నుంచి గాంధీలు వస్తే, గల్లీ నుంచి కల్తీ కాంగ్రెస్ వాళ్లు వచ్చారని మాజీ మంత్రి వ్యాఖ్యానించారు.యూత్ డిక్లరేషన్ పేరిట యువతను నయవంచనకు గురిచేశారని కేటీఆర్ మండిపడ్డారు. పాత కేటుగాళ్లు, కొత్త డూప్లికేట్ గాళ్లు కలిసి నకిలీ డిక్లరేషన్లు ఇచ్చారన్నారు. కాంగ్రెస్‌ను నమ్మి నిరుద్యోగ యువత మోసపోతోందన్నారు. యువతను నమ్మించి నట్టేట ముంచింది కాంగ్రెస్ అంటూ విరుచుకుపడ్డారు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలంటూ మోసం చేశారని ఆరోపించారు. తెలంగాణలో నోటిఫికేషన్లు లేవని.. లూటిఫికేషన్లు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. అశోక్‌నగర్‌లో రాహుల్‌గాంధీ అబద్ధపు మాటలు చెప్పారని ఆరోపించారు. రాహుల్‌కు తెలుగు రాదని, తెలంగాణ ప్రజల బాధలు అర్థం కావన్నారు.కొలువుల కుంభమేళా అని.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. కొలువులు అడిగితే యువతను పోలీసుల చేత కొట్టిస్తున్నారని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ అంటూ అవినీతి సొమ్ముతో ప్రకటనలిచ్చారని.. ఇప్పుడు జాబుల్లేవని.. ప్రభుత్వం నుంచి ఉలుకులేదు, పలుకులేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ జాబులు నింపకుండా, రాహుల్ జేబులు నింపుతున్నారని ఆరోపించారు. అన్నదమ్ముల అల్మరాలను రేవంత్ నింపుతున్నారంటూ వ్యాఖ్యానించారు. హామీలపై ప్రజలు ప్రశ్నిస్తే అవహేళనగా మాట్లాడారని.. అవమానాలు, అవహేళనలను ప్రజలు, యువత ఎప్పటికీ మర్చిపోరన్నారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ పత్రాలిచ్చి.. రేవంత్‌రెడ్డి క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగాలపై సీఎం, మంత్రులు పూటకోమాట మాట్లాడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. భూములు, బూడిద, ఇసుక దోపిడీ జరుగుతోందని.. బ్రదర్స్, బామ్మర్ది లూటిఫికేషన్ రాష్ట్రంలో జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. 'కాంగ్రెస్‌కు ఘోరీ కడతామని యువత ఒట్టు పెట్టుకుంటున్నారు. నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటుంది రేవంత్ గుర్తుపెట్టుకో. మా హయాంలో కొన్ని పొరపాట్లు జరిగాయి.. అవన్నీ సరిచేసుకుంటాం. మా హయాంలో 2.32 లక్షల మందికి ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చాం.. 1.60 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం' అని చెప్పుకొచ్చారు. 70 వేల ఉద్యోగాలిచ్చినట్టు నోటిఫికేషన్లు చూపిస్తే.. శాశ్వతంగా రాజకీయాలను వదిలేస్తానంటూ రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.



# సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి.. సిరా లాంటి ద్రవం చల్లిన మహిళ..

ఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

కాక్రోచ్ జనతా పార్టీ (జబీూ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై సిరా లాంటి ద్రవంతో ఓ మహిళ దాడి చేసింది. జంతర్ మంతర్ వద్ద దీప్కే తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించి ప్రసంగిస్తుండగా ఈ ఘటన జరిగింది. గుర్తుతెలియని మహిళ వారి సమావేశంలోకి ప్రవేశించి అతనిపై దాడికి పాల్పడింది. దీంతో దీప్కే మద్దతుదారులు మహిళ వైపు ఒక్కసారిగా దూసుకెళ్లడంతో జంతర్ మంతర్ వద్ద కాసేపు గందరగోళం నెలకొంది. అయితే, మహిళ ఎవరు? దాడి వెనుక ఉన్న ఉద్దేశం ఏంటనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. సోనమ్ వాంగ్ చుక్ దీక్ష భగ్నం తర్వాత తాను కూడా నిరశనకు దిగుతానని దీప్కే ప్రకటించిన కాసేపటికే అతనిపై ఈ దాడి జరిగింది. ఘటన అనంతరం ఎక్స్ వేదికగా దీప్కే స్పందించారు. దాడికి సంబంధించిన వీడియోను పోస్టు చేస్తూ 'నీలం నా రంగు... జై భీమ్!' అని ఆయన పేర్కొన్నారు.కాగా, ఈ రోజు (శనివారం) సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. 21వ రోజుకు చేరుకున్న నిరశన దీక్షను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల ప్రశ్నపత్రాల లీక్ ఘటనలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సీజేపీ ఆధ్వర్యంలో వాంగ్‌చుక్ నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జూన్ 28 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టడంతో ఆయన దాదాపు 9.5 కిలోల బరువు తగ్గారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి దీక్షను భగ్నం చేశారు. ఈ ఘటన అనంతరం గంటల వ్యవధిలోనే అభిజీత్ దీప్కేపై మహిళ దాడి చేసింది.



అన్వేషనేత్రం

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా వంశీ కృష్ణ సోమవారం బాధ్యతల స్వీకరణ



నల్లగొండ, జులై 18 (అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమితులైన ప్రత్యేక గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ శ్రీ బి. వంశీ కృష్ణ సోమవారం (20-07-2026) ఉదయం 10 గంటలకు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటివరకు పోస్టింగ్ కోసం నిరీక్షణలో ఉన్న ఆయనను ఇటీవల ప్రభుత్వం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా నియమించింది. ఈ సందర్భంగా నిర్వహించే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముద్రిత, దృశ్య, డిజిటల్ మాధ్యమాల ప్రతినిధులు నిర్ణీత సమయానికి హాజరుకావాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో కోరింది.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిలో పరుగులు పెట్టించిన నాయకుడు జగదీశ్ రెడ్డి

ఘనంగా మాజీమంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్







సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :18 ( అన్వేషనేత్రం ):

ఉమ్మడి నల్లగొండ జిల్లా ను అభివృద్ధిలో పరుగులు పెట్టించిన సూర్యాపేట సింహ స్వప్నం తెలంగాణ పోరాట యోధుడు మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అని గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శనివారం జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి బాణాసంచాలు పేల్చి ఘనంగా నిర్వహించారు. భాగంగా ఉదయం 8:00 గ: లకు సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, శ్రీమతి నిమ్మల స్రవంతి (26వ వార్డు మాజీ కౌన్సిలర్‌బి ) ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ క్రింద అల్పాహారం అనంతరం ఏరియా ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వి., జగదీష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి. ప్రభాకర్ రెడ్డి, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీమతి పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్,8వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి హిందు శ్రీ, సూర్యాపేట మండల మాజీ జెడ్పిటిసి జీడి బిక్షం, సయ్యద్, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్ జిల్లా:-



వికారాబాద్ నియోజకవర్గంలో రూ. 261 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు,స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు,జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు..

ఈ సందర్భంగా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ..

ప్రజలకు సురక్షితమైన,నాణ్యమైన,వేగవంతమైన రవాణా సౌకర్యాలను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం..ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో దేశానికే ఆదర్శంగా రహదారుల అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు..



# సూర్యాపేట లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :18 (అన్వేషనేత్రం ):





రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ







జెండా ఎగరవేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం నాడు సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా నియమించబడిన వెలుగు వెంకన్న మరియు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి గత మూడు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు తక్కువగా వచ్చాయని, మండలాల్లో సాధించిన ఓట్లతో పోలిస్తే సూర్యాపేటలో ఓట్లు తక్కువగా వస్తున్నాయని, కాబట్టి ఈసారి సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధికంగా ఓట్లు పడేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుంచే వ్యూహరచన చేయాలని అన్నారు. సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్నకు పట్టణ అధ్యక్షుడు పదవి రావడం కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తుందని ఆయన నాయకత్వంలో సూర్యాపేటలో బ్రహ్మాండమైన మెజార్టీ సాధించాలని అన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో కూడా కమిటీలు వేయాలని పట్టణ అధ్యక్షులుకు సూచించారు. వెలుగు వెంకన్న వివాదరహితుడని, అంకితభావంతో పనిచేసే నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో సూర్యాపేటలో నాయకులు కలిసిమెలిసి పనిచేయడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, పార్టీ లో వర్గపోరు వల్లనే ఎమ్మెల్యేగా జగదీశ్ రెడ్డి గెలవడం జరిగిందని అంతేతప్ప బిఆర్ఎస్ పార్టీకి బలం లేదని అన్నారు. ఈసారి నాయకులందరూ ఏకమై ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా గట్టిగా ప్రయత్నం చేయాలని సూర్యాపేటను కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రమణారెడ్డి, నేరెళ్ళ మధు, బెల్లంకొండ శ్రీరాములు, బంటు చొక్కయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారూక్, పాలగాని కృష్ణ, మేగ్య తండా సర్పంచ్ రాజు నాయకులు నిమ్మల వెంకన్న,దొంతిరెడ్డి సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్, ధర్మానాయక్ , రంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హయాంలో
హైదరాబాద్‌లో ఇళ్ల ధరలు అమాంతం పెరిగి
సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు
సొంత ఇల్లు ఒక కలగా మారింది.
ఒకప్పుడు లక్షల్లో లభించిన ఇళ్లు
కోట్ల రూపాయల స్థాయికి చేరడం చేసాడు ఖజ=.
పేద, మధ్యతరగతి ప్రజలు గృహాలకు దూరమయ్యారు.

కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
అందరికీ అందుబాటు గృహాలు
పేదలకు ఇంటి స్థలాలు
పారదర్శక పట్టణాభివృద్ధి
సామాన్య ప్రజలకు న్యాయం
ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



ఇతీ. బొమ్మెరా సమ్మయ్య స్టాలిన్
టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ
రాజ డిపార్ట్మెంట్

## నకిరేకల్ నియోజకవర్గం :-

చిట్యాల మండలం బొంగొనిచెర్వు గ్రామంలో రూ. 63 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బొంగొనిచెర్వును గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. రైతులు, మహిళల సౌకర్యార్థం







గ్రామంలో ఐకేపీ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిపై బీఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల పాలుచేసిందని విమర్శించారు. గతంలో ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి స్వయం సమృద్ధి దిశగా నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తగిన సబ్సిడీలు అందలేదని, ఇప్పుడు రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



## నకిరేకల్ నియోజకవర్గం



తేదీ: 18-07-2026 । శనివారం

నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ా×= ప్రత్యేక సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు దీూా కో-ఆర్డినేటర్లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సభ్యులు జు=ా లెవల్ కో ఆర్డినేటర్ చామల శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని దీూా కో-ఆర్డినేటర్లకు దిశానిర్దేశం చేశారు. అలాగే బూత్ వారీగా పెండింగ్ దరఖాస్తులు, కొత్త ఓటర్ల నమోదు, పేరు మార్పులు, చిరునామా మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అధికార యంత్రాంగం, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దీూా కో-ఆర్డినేటర్లు మరియు సంబంధిత నాయకులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ఎల్‌నినో.. రైతాంగానికి ముప్పు



ప్రకృతి సంకేతాలను పసిగట్టి వ్యవసాయ విధానాలను మార్చుకోకపోతే తీవ్ర నష్టం తప్పదు. వ్యవసాయం ప్రకృతిపై ఆధారపడిన జీవన విధానం. వర్షం కురిస్తే పంట పండుతుంది, వర్షం దూరమైతే రైతు జీవితమే అనిశ్చితిలో పడుతుంది. ఇటీవలి కాలంలో ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు తీవ్రరూపం దాల్చుతున్నాయి. వాటిలో అత్యంత ప్రభావవంతమైన ప్రకృతి దృగ్విషయాల్లో ఒకటి ఎల్‌నినో. ఇది వేల కి.మీ దూరంలోని పసిఫిక్ మహాసముద్రంలో ప్రారంభమైనప్పటికీ, దాని ప్రభావం భారతదేశంలోని పొలాల వరకు చేరుతుంది. ముఖ్యంగా వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో దీని ప్రభావం రైతుల ఆర్థిక, సామాజిక జీవితాలను తీవ్రంగా కుదిపేస్తుంది. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న కోట్లాది కుటుంబాలకు ఎల్‌నినో కేవలం వాతావరణ శాస్త్ర పదం కాదు, అది ఆశలను పరీక్షించే పరిస్థితి. విత్తనాలు నేలలో పడిన తర్వాత ఆకాశం వైపు ఎదురు చూసే రైతుకు ప్రతి మేఘం ఆశ, ప్రతి ఎండిన రోజు ఆందోళన. అలాంటి సమయంలో వర్షాలు ఆలస్యం కావడం, తక్కువగా కురవడం లేదా అసమానంగా పడటం రైతును సంక్షోభంలోకి నెడుతుంది. దేశంలోని సాగుభూమిలో గణనీయమైన భాగం వర్షాధారమే. అందువల్ల రుతుపవనాలు బలహీనపడిన ప్రతి సందర్భంలో పంటల సాగు, దిగుబడులు, గ్రామీణ ఉపాధి, ఆహార భద్రత, ధరలు వంటి అనేక అంశాలు ప్రభావితమవుతాయి. ఎల్‌నినో ప్రభావం మొదట కనిపించేది వర్షాల అస్థిరతలోనే. సాధారణంగా జూన్‌లో మొదలయ్యే వర్షాలు ఆలస్యమవడం, కొద్ది రోజుల్లో భారీగా కురిసి మళ్లీ ఎక్కువకాలం విరామం ఇవ్వడం వంటి పరిస్థితులు రైతుల ప్రణాళికలను దెబ్బతీస్తాయి. ఒకసారి విత్తనాలు వేసిన తర్వాత తేమ లేకపోతే అవి మొలకెత్తవు. మొలకెత్తినా ఎండలకు తట్టుకోలేక ఎండిపోతాయి. దీంతో రైతు మళ్లీ విత్తనాలు కొనాల్సి వస్తుంది. పెట్టుబడి రెండింతలు అవుతుంది. సోయాబీన్ వంటి పంటలు వర్షాలపై ఆధారపడుతాయి. వర్షాభావంవల్ల సాగు విస్తీర్ణం తగ్గడమే కాకుండా దిగుబడులు కూడా తగ్గుతాయి. సాగునీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో కూడా చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరుగుతుంది. బోర్లుఎండిపోవడం, విద్యుత్ వినియోగం పెరగడం, సాగు ఖర్చులు అధికమవడం రైతుల లాభాలను తగ్గిస్తుంది. వాతావరణ మార్పుల ప్రభావం కేవలం పంటలకే పరిమితం కాదు. పశుసంవర్ధక రంగం కూడా తీవ్రంగా దెబ్బతింటుంది. పచ్చిమేత కొరత, తాగునీటి సమస్య, పాల ఉత్పత్తి తగ్గుదల గ్రామీణ కుటుంబాల ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. వ్యవసాయ కూలీలకు పనిదినాలు తగ్గిపోతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మొత్తం మందగిస్తుంది. ఈ పరిస్థితుల్లో రైతుల ముందున్న అతిపెద్ద సవాలు అనిశ్చితి. ఎప్పుడు వర్షం పడుతుందో తెలియదు.ఏ పంట వేయాలో స్పష్టత ఉండదు. పెట్టుబడి పెడితే తిరిగి వస్తుందా అనే సందేహం వెంటాడుతుంది. సన్నకారు రైతులకు ఇది మరింత భారంగా మారుతుంది. పంట విఫలమైతే అప్పు తీర్చలేని పరిస్థితి, వడ్డీ భారం, కుటుంబ ఆర్థిక సంక్షోభం తప్పదు. అయితే ప్రతి ఎల్‌నినో సంవత్సరంలో ఒకేవిధమైన ప్రభావం ఉంటుందని భావించడం కూడా సరైంది కాదు. కొన్ని ప్రాంతాల్లో తక్కువ ప్రభావం ఉండవచ్చు, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన వర్షాభావం కనిపించవచ్చు. అందుకే జిల్లా, మండల స్థాయి వాతావరణ అంచనాల ఆధారంగా రైతులకు సకాలంలో సలహాలు అందించడం అత్యంత అవసరం. వ్యవసాయ శాఖ పాత్ర ఇక్కడ కీలకంగా మారుతుంది. ఏ ప్రాంతంలో ఏ పంట వేయాలి? ఏ రకమైన విత్తనాలు అనుకూలం? తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు ఏమిటి? అనే విషయాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి. శాస్త్రవేత్తల సూచనలు రైతులకు సులభంగా చేరేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. చిన్న ఉద్యోగాలకు నైపుణ్యమే దన్ను నీటి నిర్వహణ కూడా ఇప్పుడు అత్యవసర అంశంగా మారింది. ప్రతి వర్షపు చినుకును ఒడిసిపట్టే విధంగా చెరువులు, కుంటలు, ఫార్మ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, సూక్ష్మసేద్య పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలి. భూగర్భ జలాల వినియోగంలో మితి పాటించాలి. వర్షపు నీటి సంరక్షణను గ్రామ స్థాయి ప్రజాఉద్యమంగా మార్చాలి. పంటల వైవిధ్యీకరణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రతి ప్రాంతంలో ఒకే పంటపై ఆధారపడకుండా తక్కువ నీరు అవసరమయ్యే పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్‌కు అనుసంధానమైన వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ సదుపాయాలు రైతుల ఆదాయాన్ని స్థిరపరుస్తాయి. ప్రభుత్వం కూడా విపత్తు సంభవించిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అందుబాటులో ఉంచడం, పంట బీమాను సమర్థవంతంగా అమలు చేయడం, పంట నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందించడం, రుణాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యలు రైతులకు ఊరటనిస్తాయి. ఎల్‌నినో మన నియంత్రణలో ఉండకపోవచ్చు. కానీ దాని ప్రభావాన్ని తగ్గించే ప్రణాళికలు మాత్రం మన చేతుల్లోనే ఉన్నాయి. వాతావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ విధానాలను పునర్నిర్మించుకోవడం కాలానుగుణ అవసరం. ప్రకృతి మారుతోంది.. దానికి అనుగుణంగా వ్యవసాయ విధానాలు కూడా మారాలి. లేకపోతే ప్రతి సంవత్సరం రైతు ప్రకృతితో పోరాడాల్సిన పరిస్థితి కొనసాగుతుంది. రైతు బతికితేనే దేశం బతుకుతుంది. రైతు నిలబడితేనే ఆహార భద్రత ఉంటుంది. అందుకే ఎల్‌నినోను కేవలం వాతావరణ సంఘటనగా కాకుండా, వ్యవసాయ రంగానికి ముందస్తు హెచ్చరికగా భావించి ప్రభుత్వం, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతు సంఘాలు, సమాజం సమష్టిగా స్పందించాల్సిన అవసరం ఉంది.

# భారత ఇంధన ఎగుమతులు పెరుగుదల

**న్యూఢిల్లీ :**

రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో తీవ్ర ఇబ్బందులు మొదలయ్యాయి. దీంతో ఆ కొరతను భర్తీ చేయడానికి భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, తుర్కియే, యుఎఇ, పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతి చేస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా దేశాలు రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఇన్నాళ్లూ ఆధారపడ్డాయని ఎకనామిక్ టైమ్స్ కథనంలో పేర్కొంది. చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువ దృష్టి సారించింది. శీతాకాలం సమీపిస్తుండటంతో.. రష్యాలో చమురు అవసరాలు భారీగా పెరగనున్నాయి. దీంతో సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను తగ్గించిందని క్లెప్లర్ నివేదికలో వెల్లడించింది. రిఫైనరీలు దెబ్బతినడం, పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై నిషేధం వంటివి ప్రభావం చూపాయని ఆ సంస్థ నిపుణులు వెల్లడించారు. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఇవి కేవలం 40 వేల బ్యారెళ్లు మాత్రమే ఉన్నాయి. ఇక మన దేశం నుంచి తుర్కియేకు కూడా ఎగుమతులు అంతకు ముందు నెలతో పోలిస్తే 20 వేల బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు చేరాయి. గతేడాది అసలు మన దేశం నుంచి తుర్కియేకు చమురు ఎగుమతి చేయలేదు. పై రెండు దేశాలకు అధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి ఎగుమతులు అవుతున్నాయి.



## కార్ల అమ్మకాలకు జిఎస్‌టి జోష్

ఇక యుఎఇకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్లు కొనుగోలు చేయగా.. సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు చేరడం గమనార్హం. మొత్తంగా భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గత నెల ఏకంగా 14 శాతం పెరిగి రోజుకు 1.59 మిలియన్ పీపాలుగా నమోదయ్యాయి.

# కంపెనీ అవసరాలు తీర్చలేని వారు ఇంటికే

## చర్యలు ప్రారంభించిన టిసిఎస్

**న్యూఢిల్లీ :**

ప్రఖ్యాత ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) లేఆఫ్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ప్రస్తుత ఆటోమేషన్ యుగంలో కంపెనీ అవసరాలను తీర్చలేని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. అయితే, దీర్ఘకాలం కంపెనీతో అనుబంధం కలిగిన ఉద్యోగులకు మాత్రం దాదాపు రెండేళ్ల వేతనం పరిహారంగా చెల్లించనుంది. ఈ ఏడాది జులైలో ప్రకటించిన 12 వేల మందికి లేఆఫ్‌ల ప్రకటనలో భాగంగా ఈ ప్రక్రియను చేపట్టింది. క్లయింట్ అవసరాలు తీర్చలేని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు లేని ఉద్యోగులను టిసిఎస్ తొలగిస్తోంది. ఇందులో భాగంగా మూడు నెలల నోటీసు పీరియడ్ ఇస్తోంది. అంటే ఆ మూడు నెలలకు కంపెనీ వేతనంగా చెల్లిస్తుంది. దీనికి అదనంగా ఆరు నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ కింద చెల్లించనుంది. అయితే, ఎవరైతే 8 నెలలకు మించి బెంచ్‌పై ఉంటారో వారికి 'సింప్లర్ ప్యాకేజీ' మాత్రమే చెల్లిస్తారు. అంటే నోటీసు పీరియడ్ వేతనాన్ని మాత్రమే చెల్లిస్తారు.

## గరిష్ఠంగా రెండేళ్లు

కంపెనీలో 10–15 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ తాజా లేఆఫ్‌లలో ఉద్యోగం కోల్పోయిన వారికి ఏడాదిన్నర వేతనాన్ని పరిహారంగా చెల్లిస్తారు. అదే 15 ఏళ్లు దాటిన వారికి గరిష్ఠంగా రెండేళ్ల వేతనంగా ఇస్తారు. దీంతోపాటు అదనంగా ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు లభిస్తాయి. అవసరమైన వారికి టిసిఎస్ కేర్స్ ప్రోగ్రామ్ కింద మానసిక ఆరోగ్యానికి సంబంధించిన చికిత్స లేదా థెరపీని అందిస్తారు. దీంతో పాటు రిటైర్మెంట్‌కు దగ్గరపడిన వారికి ముందస్తు ఉద్యోగ విరమణకు టిసిఎస్ అవకాశం కల్పిస్తోంది. వీరికి 6 నెలల నుంచి 2 ఏళ్ల వరకు వేతనాన్ని పరిహార ప్యాకేజీ చెల్లించడంతోపాటు బీమా ప్రయోజనాలను కల్పిస్తారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# పాత జిఎస్టి చివరి నెల ఆదాయం 3,653 కోట్లు

**అమరావతి :**

పాత జిఎస్టి ధరల మేరకు సెప్టెంబర్ నెలలో 3,653 కోట్లు వసూలైంది. ఈ ధరల మేరకు ఇదే చివరి నెల కావడం విశేషం. అయితే గత నెలలో చివరి తొమ్మిది రోజులు కొత్త జిఎస్ టి స్లాబులు అమలులోకి వచ్చినప్పటికీ మెజార్టీ రోజులు పాత స్లాబుల్లోనే ఉన్నాయి,. దీంతో ఆ నెలలో వచ్చిన ఆదాయాన్ని అంతా పాత జిఎస్టి కిందకే లెక్క వేసినట్లు అధికారులు చెబుతున్నారు. అక్టోబర్ కు సంబంధించి గణాంకాలు నవంబర్ లో సిద్ధమవుతాయని, వాటి ఆధారంగా కొత్త జిఎస్ టి స్లాబుల వల్ల కలిగే లాభ నష్టాలను అంచనా వేయడం సాధ్యమవుతుందని అంటున్నారు. తాజాగా వాణిజ్య పన్నులశాఖ వెల్లడించిన వివరాల మేరకు సెప్టెంబర్ 3,653 కోట్లు జిఎస్టిగా సమకూరింది. గత ఏడాది సెప్టెంబర్ నెల్లో 3,506 కోట్లు వసూలు కాగా, తాజా ఆదాయం సుమారుగా 650 కోట్లు ఎక్కువగా వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్ వరకు మొత్తం పన్నుల వసూళ్లు 26,685 కోట్లుగా తేలింది. ఇందులో జిఎస్టి ద్వారా 17,556 కోట్లు రాగా, రద్దయిన పాత పన్ను చట్టాల ద్వారా 127 కోట్లు, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా వచ్చే వ్యాట్ నుంచి 8,245 కోట్లు, మద్యంపై వ్యాట్ ద్వారా 494 కోట్లు, వృత్తి పన్ను ద్వారా 264 కోట్లు వచ్చినట్లు తేల్చారు. గత ఏడాది సెప్టెంబర్ వరకు పోల్చిచూస్తే పెట్రో ఉత్పత్తుల ద్వారా మాత్రం కేవలం 1.72 శాతమే ఆదాయం పెరగడం గమనార్హం. 2024లో 8,105 కోట్లు రాగా, ఈ ఏడాది 8,245 కోట్లు మాత్రమే పన్ను రూపంలో చేతికందింది.

## రెట్టింపైన వసూళ్లు

జిఎస్టి అమలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు జిఎస్టి వసూళ్లు రెట్టింపయ్యాయి. గతేడాది కన్నా ఈ సెప్టెంబర్ లోనే కొంత వసూళ్లు పెరగడం విశేషం. 2017 సెప్టెంబర్లో 1,802 కోట్లు జిఎస్టి రూపంలో రాగా, 2018లో 2,023 కోట్లు, 2019లో 1,985 కోట్లు చేతికందాయి. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ 2023 నాటికి 3,658 కోట్లుగా వసూళ్లు నమోదైంది.

# జై భారత్ రమణమూర్తిపై దాడిని ఖండిస్తూ నల్లగొండలో నిరసన




**నల్లగొండ,జులై 18 (అన్వేషణేత్రం ప్రతినిధి)**

: హిందూ ఆధ్యాత్మిక వేత్త, రచయిత, సామాజిక విశ్లేషకుడు జై భారత్ రమణమూర్తిపై టెలివిజన్ చర్చా కార్యక్రమం సందర్భంగా జరిగిన భౌతిక దాడిని ఖండిస్తూ నల్లగొండలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ భావ ప్రకటనా స్వేచ్ఛ భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని పేర్కొన్నారు. భిన్నాభిప్రాయాలను హింసతో కాకుండా చర్చలు, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ఎదుర్కోవాలని, విమర్శలను సహించే ప్రజాస్వామ్య సంస్కృతి బలోపేతం కావాలని అన్నారు. జై భారత్ రమణమూర్తిపై జరిగిన దాడిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రచయితలు, పాత్రికేయులు, కళాకారులు, మేధావులు భయాందోళనలు లేకుండా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛను ప్రభుత్వం హామీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. సమాజంలో మత విద్వేషాలు, హింస, అసహనం పెరగకుండా ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను గౌరవించాలని, అన్ని మతాల పట్ల పరస్పర గౌరవం, శాంతి, సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. మతం లేదా ఇతర కారణాల పేరుతో ద్వేషాన్ని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే వారిపై చట్టం ముందు సమానంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జై భారత్ రమణమూర్తిపై జరిగిన భౌతిక దాడిని ప్రజాస్వామ్యవాదులు, మతపెద్దలు, ప్రజా సంఘాలు, అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, రచయితలు, పాత్రికేయులు, కళాకారులు, మేధావులపై బెదిరింపులు, దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, మతం పేరుతో ద్వేషం, హింసను ప్రోత్సహించే చర్యలను అరికట్టి రాజ్యాంగ విలువలు, శాంతి, సామరస్యాన్ని పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, సీఐటీయూ పట్టణ కన్వీనర్ దండంపల్లి సత్తయ్య, మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, నాయకులు జిల్లా అంజయ్య, బచ్చలకూరి రాధాకృష్ణ, రాచమల్ల వెంకటరెడ్డి, శంకర్, మాతంగి రవి, మురళి, మహేంద్ర, శివకుమార్, నారయ్య, శ్రీను, గ్యారా చంద్రయ్య పాల్గొన్నారు.

# మర్రిగూడ ఫ్లైఓవర్‌పై బీఆర్ఎస్‌ది రాజకీయ నాటకమే: మేయర్ చైతన్య

**నల్లగొండ, జులై 18 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

మర్రిగూడ ఫ్లైఓవర్‌ను రాజకీయ అంశంగా మార్చి బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ధర్నాలు, ఆరోపణలకు దిగుతున్నారని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మర్రిగూడ ఫ్లైఓవర్‌తో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణాన్ని కూడా పూర్తిచేయడంలో విఫలమైందని ప్రశ్నించారు. తగిన ప్రణాళిక, అవగాహన లేకుండానే ఫ్లైఓవర్‌కు శంకుస్థాపన చేసి, భూసేకరణ పూర్తికాకముందే పనులు ప్రారంభించడం వల్ల అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో భూసేకరణకు రూ.8 కోట్లు మంజూరు చేసి అన్ని అనుమతులు పూర్తిచేసిన అనంతరమే నిర్మాణ పనులను వేగవంతం చేశారని తెలిపారు. అలాగే 132 కిలోవోల్ట్ విద్యుత్ లైన్ తరలింపునకు అవసరమైన నిధులను గత ప్రభుత్వం అంచనాల్లో పొందుపరచలేదని,



అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.2.50 కోట్లు మంజూరు చేయించి సమస్యను పరిష్కరించారని చెప్పారు. నిధుల ప్రణాళిక లేకుండానే గత ప్రభుత్వం పనులకు శ్రీకారం చుట్టడంతో ఆలస్యం జరిగిందని విమర్శించారు. ప్రస్తుతం ఫ్లైఓవర్ నిర్మాణంతో పాటు సుందరీకరణ పనులను కూడా చేపట్టి నల్లగొండకు గుర్తింపుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కొనసాగుతుండగా వాటిని చూసి బీఆర్ఎస్ నాయకులు రాజకీయ ఆరోపణలకు పాల్పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రభుత్వ వైద్య కళాశాల సహా పలు అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేసిందని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని ప్రజలు తిరస్కరించినా ఆయన తీరు మారలేదని, వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, లేకపోతే ప్రజలే తగిన సమాధానం చెబుతారని మేయర్ హెచ్చరించారు.

# ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా పై చర్యలు చేపట్టాలి....

**జనవాసాలకు దూరంగా ఫార్మను తరలించాలి....**

**సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్....**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :18 ( అన్వేషనేత్రం ):**

ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కోహెన్స్ (సువెన్) ఫార్మా పై కలెక్టర్ చర్యలు చేపట్టాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ధర్మ బిక్షం భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో 5,6 18 వార్డులకు విస్తరించి ఉన్న వస్త్ర తండా, దాసాయిగూడెం, దురాజ్పల్లి, శాంతినగర్ ఆ ప్రాంతవాసులు కోహెన్స్ (సువెన్) ఫార్మా నుంచి వచ్చే కలుషితమైన నీటిని విడుదల చేయటం వల్ల భూగర్భ జలాలన్నీ కలుషితం చేసి ఆ నీరు నుంచి వచ్చే విషవాయువులతో వచ్చే దుర్వాసన వల్ల పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధుల ప్రాణాలతో చెలగాటమాడుతూ వారు అనారోగ్యానికి గురవుతున్న పట్టించుకోకుండా ఫార్మ కంపెనీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సి ఎస్ ఆర్ (జూ= )నిధులు ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కేటాయించకుండా దుర్వినియోగం చేస్తున్నారని ఆయన అన్నారు. అక్కడి రైతులు పంటలు పండించినప్పటికీ ఈ కలుషిత నీరు వల్ల పంటలు నష్టం జరుగుతుందని ఆ రైతులను కూలీలుగా మార్చే వారి ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ఈ ఫార్మని ఇక్కడ లేకుండా




దూర ప్రాంతానికి తరలించాలని ఆయన కోరారు. కలెక్టర్ ఈ ఫార్మా పై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ?? ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వారికి వెంటనే సి ఎస్ ఆర్ (జూ= ) నిధుల నుండి హెల్త్ క్యాంపులు పెట్టించాలని, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి వారికి ఆర్థిక సహకారం అందించాలని, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి అనారోగ్యంతో చనిపోయిన వారికి ఆర్థిక సాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్ , కప్పల రాము, బుల్లెదు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ నేర సామ్రాజ్యం బట్టబయలు

**యువకులను మభ్యపెట్టి చోరీల వైపు మళ్లింపు.. ప్రత్యేక శిక్షణ ఇచ్చిన కరుడుగట్టిన నేరస్థుడు**

**8 మంది అంతర్‌రాష్ట్ర చోరీ ముఠాలో 6 మంది అరెస్ట్.. ఇద్దరు పరారీ**

**40 చోరీ కేసుల ఛేదన..**

**రూ.53 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు సహా భారీ ఆస్తుల స్వాధీనం**

**ఉమ్మడి నల్లగొండ,జూలై 18 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

రెండు తెలుగు రాష్ట్రాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారిన మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర నేరస్థుడు భూష్మి శ్రీకాంత్ అలియాస్ అమ్మిరాజు ఏర్పాటు చేసిన నేర ముఠాను నల్గొండ జిల్లా పోలీసులు ఛేదించారు. ముఠాలోని ఆరుగురు సభ్యులను అరెస్టు చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి రూ.53 లక్షల విలువైన 260 గ్రాముల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి ఆభరణాలు, రూ.1.50 లక్షల నగదు, రెండు టీవీలు, రెండు సౌండ్‌బార్లు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఏడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వెల్లడించారు. మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 257/2024 (సెక్షన్లు 331(4), 305 బీఎన్ఎస్) కేసు దర్యాప్తులో భాగంగా ఇటీవల అరెస్టైన భూష్మి శ్రీకాంత్‌ను విచారించగా అతని నేర సామ్రాజ్యానికి సంబంధించిన అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. శ్రీకాంత్ ఇచ్చిన సమాచారం ఆధారంగా తెలంగాణలో 28, ఆంధ్రప్రదేశ్‌లో 12 కలిపి మొత్తం 40 చోరీ కేసులను ఛేదించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, డి. చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, మిర్యాలగూడ-2 టౌన్ ఎస్ఐ ఆంజనేయులు, మాడ్గులపల్లి ఎస్ఐ సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా, సమాచార సేకరణతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తృతంగా గాలింపు నిర్వహించి పిడుగురాళ్ల, అంజనీపురం, మండేపూడి ప్రాంతాల్లో ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వెలుగులోకి వచ్చిన వివరాలు మరింత సంచలనంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. విజయవాడ, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నల్గొండ జిల్లాల్లో తలదాచుకుంటూ వైన్ షాపుల వద్ద పరిచయమైన యువకులను శ్రీకాంత్ తన వలలోకి దింపేవాడని వెల్లడించారు. మొదట వారికి మద్యం తాగించడం, డబ్బులు ఖర్చు చేయడం, వారి వ్యక్తిగత సమస్యలు తెలుసుకుని సహాయం చేస్తున్నట్లు నమ్మకం కల్పించి దగ్గర చేసుకునేవాడని చెప్పారు. అనంతరం "తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించే మార్గం చోరీలే" అంటూ ప్రలోభపెట్టి నేరాల వైపు మళ్లించేవాడని తెలిపారు.







అంతేకాకుండా తాళాలు ఎలా పగులగొట్టాలి, ఎలాంటి ఇళ్లను లక్ష్యంగా ఎంచుకోవాలి, రాత్రివేళల్లో ఎలా చోరీ చేయాలి, పోలీసుల కదలికలను ఎలా గమనించాలి, సీసీటీవీ కెమెరాలకు ఎలా చిక్కకుండా ఉండాలి, చోరీ చేసిన బంగారం, వెండిని ఎక్కడ విక్రయించాలి వంటి అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు విచారణలో తేలిందన్నారు. మొత్తం తొమ్మిది మంది సభ్యులతో ఈ ముఠాను శ్రీకాంత్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో తమ్మిశెట్టి నాగరాజు మినహా మిగిలిన వారిపై గతంలో ఎలాంటి నేర చరిత్ర లేదని తెలిపారు. నాగరాజుపై ఆంధ్రప్రదేశ్‌లో 10కిపైగా కేసులు ఉండగా, ఒక డెకాయిటీ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించాడు. రాజమండ్రి సెంట్రల్ జైలులోనే నాగరాజుకు భూష్మి శ్రీకాంత్‌తో పరిచయం ఏర్పడింది. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా అతని ప్రవర్తనలో మార్పు రాకపోగా, శ్రీకాంత్‌కు ఆశ్రయం కల్పిస్తూ కలిసి నేరాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందని ఎస్పీ వెల్లడించారు. ఈ ముఠా ప్రధానంగా తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడేదని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 40 ఆస్తి నేరాల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. 12 వేర్వేరు ఘటనాస్థలాల్లో లభించిన వేలిముద్రలు నిందితుల వేలిముద్రలతో సరిపోలినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో నిర్ధారణ అయిందన్నారు. అలాగే పలు కేసుల్లో సీసీటీవీ దృశ్యాల ఆధారంగా కూడా నిందితులను గుర్తించినట్లు తెలిపారు.

పట్టుబడిన నిందితులు: తమ్మిశెట్టి నాగరాజు (32), లారీ డ్రైవర్, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా; అల్లంశెట్టి సాయి కిరణ్ అలియాస్ పాండు (22), కూలీ, అంజనీపురం; సమంతపు వెంకట అశోక్ (33), పురోహితుడు, అంజనీపురం; ఆలేటి కోటేశ్వర్ రావు (22), ఆటో డ్రైవర్, పిడుగురాళ్ల; సపావత్ నాగ కిరణ్ బాబు నాయక్ (31), ఆటో డ్రైవర్, మండేపూడి, అమరావతి మండలం; పిల్లి రాజేష్ (25), బైక్ మెకానిక్, పెదకూరపాడు మండలం. పరారీలో ఉన్న నిందితులు: గాడిబోయిన గోపి సాయి (22), ఆటో డ్రైవర్; తమ్మంద్ర రమేష్ (34), ఆటో డ్రైవర్.

మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ-1 టౌన్, మిర్యాలగూడ-2 టౌన్, నల్గొండ-1 టౌన్, వాడపల్లి, తిప్పర్తి, మాడ్గులపల్లి, చండూర్, కనగల్, డిండి, నరసరావుపేట, సంతమాగులూరు, ఇబ్రహీంపట్నం (ఎన్‌టీఆర్ జిల్లా), మద్దిపాడు, ఫిరంగిపురం, సింగరాయకొండ, అద్దంకి, కొల్లిపార, నల్లపాడు, బాపట్ల, పిడుగురాళ్ల, విజయవాడ పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఈ ముఠా చోరీలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.

"నేరస్థుడు ఎంత తెలివిగా ప్రణాళికలు రచించినా, ఎంత జాగ్రత్తగా నేరాలకు పాల్పడినా చట్టం నుంచి తప్పించుకోలేడు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దర్యాప్తు, ప్రజల సహకారంతో ప్రతి నేరస్థుడిని చట్టం ముందు నిలబెడతాం. యువత తప్పుడు ప్రలోభాలకు లోనై నేరాల వైపు వెళ్లకుండా జాగ్రత్తపడాలి" అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.

ఈ అంతర్‌రాష్ట్ర చోరీ ముఠాను ఛేదించి నిందితులను అరెస్టు చేసిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, డి. చంద్రశేఖర్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఇన్‌స్పెక్టర్ పీఎన్‌డీ ప్రసాద్, నిడుమనూరు ఎస్ఐ విజయకుమార్, సీసీఎస్ ఎస్ఐ యూ. సురేశ్‌తో పాటు సిబ్బంది విష్ణువర్ధనగిరి, పుష్పగిరి, నాగరాజు, వహీద్ పాషా, ఫయాజ్, శివరాజ్, నరేష్, గులాం దస్తగిరి, కమల్ కిశోర్, సాయి, జునైద్, నాగరాణి తదితరులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి విద్యాశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజున కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలు చేసిన పాస్టర్స్

**కేక్ కట్ చేసీ స్విట్స్ పంచిన బిషప్ దుర్గం ప్రభాకర్**

**పాస్టర్ సి. హెచ్. శ్యాంప్రసాద్**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై :18 ( అన్వేషనేత్రం ):**

సూర్యాపేట మండల కేంద్రం కేసారం గ్రామంలోని బేతెస్థ సువార్త ప్రార్ధన మందిరంలో తెలంగాణ మాజీ తొలి విద్యాశాఖ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కేసారం బేతెస్థ సువార్త చర్చి లో ప్రత్యేక ప్రార్ధనలు చేసి కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టినారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా సూర్యుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు, ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన నాయకులు,అభివృద్దె లక్ష్యం గా రాష్ట్ర ప్రగతి లో సూర్యాపేట ను తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్ళి సూర్యాపేట క్రైస్తవులకు 77 సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చి, క్రైస్తవ భవన్ కు 20 గుంటలు స్థలం కేటాయించి, సమాధుల తోటకు 4 ఎకరాల భూమి నీ ఇచ్చి 50 లక్షలతో ప్రహరీ గోడ, బాత్ రూమ్స్ నిర్మాణం చేసి ఇచ్చి, 35 చర్చి లకు 1.50 ఒక కోటి యాభై లక్షలు కేటాయించి ఇచ్చి ,క్రైస్తవ అభివృద్ధికి కృషి చేసిన ఒకే ఒక్కడు, మాట ఇస్తే వెనుతిరుగని మనసున్న మహారాజు మన ప్రియతమా నాయకులు అనీ వారి నాయకత్వం లో అన్నీ వర్గాలకు



ఎంతో మేలుజరిగిందనీ,మత సామరస్యతను కాపాడి హిందూ, ముస్లిం, క్రైస్తవులకు సమూచిత స్థానం కల్పించి భారత రాజ్యాంగం లోని సెక్యులర్ పదానికి అర్థం చెప్పిన గొప్పనాయకుడని యేసుక్రీస్తు దయ,కరుణ,వారికి మంచి ఆయురారోగ్యాలు కలిగించాలని సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ పాస్టర్స్ వారికోరకు ప్రత్యేక ప్రార్ధన చేసి వారిని దీవించినారు. ఈ కార్యక్రమం లో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చింత మనిషే, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పాల్గొన్నారు.



# జనం మెచ్చిన నాయకుడు జగదీష్ అన్న

**జన్మదినం సందర్భంగా9వ వార్డు లో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

**ప్రత్యేక పూజలు, సర్వమత ప్రార్థనలు**

**మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై :18 (అన్వేషనేత్రం ):: తొమ్మిదో వార్డులో శనివారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు మరియు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో 14 ఏళ్ల పాటు కేసీఆర్‌కు వెన్నంటి నిలిచి ఉద్యమ విజయానికి కీలక పాత్ర పోషించిన నాయకుడు జగదీష్ రెడ్డి అని కొనియాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రగతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.జన్మదిన వేడుకల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు చర్చిలు, మసీదుల్లో సర్వమత ప్రార్థనలు చేపట్టారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి గత పదేళ్లలో సూర్యాపేటలో జరిగిందని, ప్రజలకు స్వచ్ఛమైన కృష్ణా తాగునీరు, మెడికల్ కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, నూతన జిల్లా కలెక్టరేట్ వంటి



అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చి నియోజకవర్గ రూపురేఖలను మార్చిన ఘనత జగదీష్ రెడ్డిదేనని కొనియాడారు. బడుగు, బలహీన, దళిత వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి, ప్రజాసేవలో ఆదర్శ నాయకుడిగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వందలాది మందికి అన్నదానం నిర్వహించి జగదీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జగదీష్ రెడ్డి మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ విద్యార్థినులకు యూనిఫాంలు, అవసరమైన వస్తువుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..



హనుమకొండ తేది: 17-07-2026 వరంగల్ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గార్లు శాంతిభద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై విస్తృత చర్చ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి గారు శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు యూనిఫాంలు, విద్యకు అవసరమైన పలు వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. బాలికల విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత




ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థినులు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువలు అలవర్చుకుని






తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు



తీసుకురావాలని సూచించారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారుఅనంతరం విద్యార్థినులతో మమేకమైన ఎమ్మెల్యే వారి చదువులు, వసతి, భోజనం, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి యశస్విని రెడ్డి పరిపాలన లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది

పాలకుర్తి రిజర్వాయర్ చెన్నూరు రిజర్వాయర్
పాలకుర్తి లో 50 పడకల హాస్పిటల్




తొర్రూరు 100 పడకల ఆసుపత్రి
250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్
తొర్రూరు మినీ ట్యాంక్ బండ్
పాలకుర్తిలో మినీ స్టేడియం త్వరలో
130 కోట్లతో కరెంట్ సబ్ స్టేషన్
పాలకుర్తి రేపటికోసం
యశస్విని
ఈ వేగాన్ని ఆపేదెవ్వడు
వై ర్ టీమ్
యశస్వినిరెడ్డి పాలకుర్తి డెవలప్మెంట్ ప్రోగ్రెస్ తెలంగాణ




## ఈరోజు నిరుద్యోగ యువత రెచ్చగొడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సరూర్ నగర్ లో నిర్వహిస్తున్న సభ నిరుద్యోగ యువతను మళ్లీ మోసం చేసే కార్యచరణ చేపట్టింది..

ఈరోజు విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఆది నాయకత్వం గతంలో మా పిసిసి అధ్యక్షులు నేటి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి గారు నిరుద్యోగులకై నిరుద్యోగ సైరాన్ కు పిలుపునిస్తే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి గారిని గృహ నిర్బంధం చేసి కార్యకర్తలను ఎక్కడికక్కడ అక్రమ అరెస్టు చేస్తే మన నాయకులు నిరుద్యోగ యువతకు అన్యాయన్నీ సహించలేక నాదీ నగర్ చౌరస్తాలో గల తెలంగాణ అమరవీరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందినిరుద్యోగులకు అన్యాయం చేసిన ఈ గత ప్రభుత్వం నేడు నిరుద్యోగ యువతకోసం










నిర్వహిస్తున్నటువంటి ఈ సభను చూస్తే సవతి తల్లి ప్రేమను చూపిస్తూ నిరుద్యోగ యువతను మళ్లీ ఒక్కసారి మోసం చేస్తున్నారు..నిరుద్యోగ యువతకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అండగానే ఉంటుంది.. గమనించి ఈ బీఆర్ఎస్ చేస్తున్న మోసాన్ని తిప్పికోటండి




## విద్యార్థినుల భద్రతకు పోలీసుల భరోసా

**పోలీస్ అక్క"తో చట్టాలపై అవగాహన.. వేధింపులకు చెక్ చెప్పాలని పిలుపు**

నల్లగొండ, జులై 18 (అన్వేషణేత్రం ప్రతినిధి): జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళా పోలీసుల ఆధ్వర్యంలో "పోలీస్ అక్క" అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, బాలికల రక్షణకు పోలీసు శాఖ అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థినులు నిర్భయంగా విద్యాభ్యాసం కొనసాగించేలా సురక్షిత వాతావరణాన్ని



కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మహిళా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మహిళలపై వేధింపులు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, బ్యాంకింగ్ సమాచారం వంటి గోప్యమైన సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. వేధింపులు, బెదిరింపులు లేదా అనుమానాస్పద సంఘటనలు ఎదురైన వెంటనే డయల్-100, షీ టీమ్స్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విద్యార్థినులకు




సూచించారు. ప్రతి ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందిస్తారని, మహిళల భద్రత కోసం పోలీసు శాఖ 24 గంటలూ అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే మహిళల రక్షణకు అమలులో ఉన్న చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన చర్యలపై వివరించారు. "పోలీస్ అక్క" కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, తమ హక్కులను తెలుసుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రోత్సహించడమే లక్ష్యమని మహిళా పోలీసులు పేర్కొన్నారు.



# నిరుద్యోగుల గురించి బీఆర్ఎస్ నేతలుమాట్లాడుతుంటే... సంపినోడే వచ్చి సంతాపం తెలిపినట్లుఉంది..!

**బీఆర్ఎస్ పార్టీ నేతల మాటలు వింటే దయ్యాలు వేదాలువల్లిస్తున్నట్లు ఉంది...!**

**పదేళ్లు పేపర్ లీకులు, పరీక్షల వాయిదాలతో ఎందరో విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ... మాట్లాడుతున్నారో అనడానికి బీఆర్ఎస్ నేతలకుసిగ్గుండాలి..!!**

మంచిర్యాల, హుజురాబాద్, సిరిసిల్ల, ఇలా రాష్ట్రవ్యాప్తంగా... మీ సర్కార్ తీరు వల్ల సునీల్ నాయక్, మహేశ్, అశోక్, భాష, షబ్బీర్, ప్రవళిక, చనిపోయిన విషయం, మరిచిపోయారా



బీఆర్ఎస్ నాయకుల్లారా...?కనీసం మానవత్వంతోనైనా వారి కుటుంబాలను పరామర్శించలేని, మీరు ఇవాళ నిరుద్యోగుల గురించి మాట్లాడటమంటే... కన్నతల్లికి అన్నం పెట్టలేనోడు పినతల్లికి బంగారు గాజులు కొన్నట్టు ఉన్నది మీ కథ..!! మిమ్మల్ని ఏం అనాలో అర్థం కావడం లేదు మీరు ఎన్ని డ్రామాలు చేసినా మిమ్మల్ని ప్రజలు నమ్మే రోజులు అయిపోయాయి...!!ఇలా పేపర్లు లీక్ చేసి, నోటిఫికేషన్లు లేట్ చేసి, పరీక్షలు వాయిదా వేసి ఎంతో మంది విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మహత్యలకు మీరే కారణమయ్యారు, వారి కుటుంబాలకు తీరని శోకాన్ని మిగిల్చారు, ఇవన్నీ మరిచి ఇప్పుడు కపట నాటక ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు...!!మందు మీ పాలనలో చనిపోయిన విద్యార్థులు, నిరుద్యోగుల మరణాలకు క్షమాపణ చెప్పి, మీరు ఏం చెప్పాలనుకున్నారోఆది చెప్పండి...!!ఇప్పుడు కొత్తగా నిరుద్యోగుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, పాడి కౌశిక్ రెడ్డి, క్రీశాంక్ ఎక్కడున్నారు...!! ఇప్పుడున్న సోయి ఆనాడు ఏమైంది. .. ఈనాడు చూపిస్తున్న మీ దొంగ కపట నాటకాల ప్రేమ ఆనాడు ఎక్కడ పోయింది...!!మీ దురహంకార పాలనలో ఉద్యోగ పోటీ పరీక్షలే కాదు, చదువుకునే పేపర్లను లీక్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ నేతల్లారా మీది కాదా..!!హైదరాబాద్,లో ప్రవళిక అనే నిరుద్యోగి చనిపోతే...ఆనాడు ఆమె చావును కూడా అవమానించిన నీచమైన చరిత్ర మీది కాదా!

**బీఆర్ఎస్ నాయకుల్లారా..!!**

నిరుద్యోగుల కోసం ఆనాడు ఆలోచన చేసింది, ఈనాడు న్యాయం చేస్తున్నది ప్రజా ప్రభుత్వం... అది కాంగ్రెస్ ప్రభుత్వం...!!రెండున్నరేళ్లలోనే 80 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిన చరిత్ర ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వనిధి అని మేం గర్వంగా చెప్తున్నాం..!!మరో 30 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసే ప్రయత్నం చేస్తోంది ఈ ప్రజా ప్రభుత్వం...!!నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియ, ఖాళీల గుర్తింపు, ఆర్థిక శాఖ ఆమోదం వివిధ దశల్లో ముందుకు సాగుతోంది...!!బీఆర్ఎస్ నాయకులను ప్రజలు ఎవరు ఆదరించడం లేదని ఇదొక డ్రామాగా ఆడుతున్న నాటకం..!!వాళ్ళు మీటింగ్ లు, ధర్నాలు పెడితే, ప్రజలు వస్తలేరని మీ నాయకులే బహిరంగగా మీటింగ్ లో చెప్పారు...!!అందుకే మీ రాజకీయ అవసరాల కోసం నిరుద్యోగులను కావాలనే రెచ్చగొడుతున్నారు...!!నిరుద్యోగ సోదరీ సోదరీమణులారా ఎవరూ బీఆర్ఎస్ నేతల ట్రాప్ లో పడొద్దు...!!గత పదేళ్ల కాలంలో నిరుద్యోగులకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ద్రోహం, ఇబ్బంది పెట్టేలా తెచ్చిన జీవోలు, విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులు, వేధింపులు మీరు ఎలా మర్చిపోయారు?నిరుద్యోగులకు కనీసం కలవడానికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేదన్న సంగతీ మనందరికీ మీకు కూడాతెలుసు కదా..!మీటింగ్ కు వెళ్లి, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిరుద్యోగులకు చేసిన అన్యాయాలపై నిలదీయండి...!!

మీ... కాటూరి రమేష్

జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు



ఈరోజు రంగారెడ్డి జిల్లా పరిధిలోగల రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ ప్రకాష్ గౌడ్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ గారు , మరియు నూతన కమిటీల నియామకం జరుగుతున్న తరుణంలో కమిటీల విషయంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అన్ని విధాలుగా అండగా ఉంటామని పూర్తిగా సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు నత్తి



ధనంజయ గారు, యువ నాయకులు చింతపట్ల పవన్ కుమార్ గారు, సీనియర్ నాయకులు మదారి భాస్కర్ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.






నల్లగొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గం, డిండి మండల కేంద్రానికి చెందిన "గోల్డ్ మెడల్ సాధించిన నారిమళ్ళ ప్రవళికను" ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే లిశ్రీ నేనావత్ బాలు నాయక్ గారు..

# చరిత్రను తెలుసుకోవడం, వారసత్వ సంపదను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత : వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**2.0' ప్రదర్శనలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**





హైదరాబాద్, ఖాజాగుడా,మహాలక్ష్మి కోర్ట్యార్డ్ లో నిర్వహించిన "ఎవతీఙ్ఖుస్త్రవ ఏ జుజవతీఎ ౕవజూ 2.0" ప్రదర్శనకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని చారిత్రక ఆధారాలు, గ్రామాలు, దేవాలయాలు, శాసనాలు, పురాతన కట్టడాలు, పురావస్తు ప్రదేశాలకు సంబంధించిన అరుదైన చారిత్రక విశేషాలను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పరిశీలించారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మన పూర్వీకులు అందించిన అమూల్యమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపదను భావితరాలకు చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. చరిత్ర గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, దానిని అధ్యయనం చేయడం ద్వారా సమాజం తన మూలాలను, సంస్కృతిని మరింత లోతుగా అర్థం చేసుకోగలదని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో చరిత్ర పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారసత్వ పరిరక్షణకు ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు.ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ చేపడుతున్న ౨తీవంవతీజవ ఎవతీఙ్ఖుస్త్రవ టశీతీ౨శీరవతీఉఎ (౯నూ) కార్యక్రమం ద్వారా మరుగున పడిన ఎన్నో చారిత్రక, పురావస్తు విశేషాలను వెలుగులోకి తీసుకువస్తున్న ఫౌండేషన్ సీఈఓ డాక్టర్ ఈ. శివనాగిరెడ్డి కృషిని ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. విలువైన పురాతన సంపదను గుర్తించి, దాని ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ చరిత్ర పరిరక్షణకు విశేష సేవలు అందిస్తున్నందుకు ఆయనను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈ. శివనాగిరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చరిత్రాభిమానులు, పరిశోధకులు, విద్యార్థులు, సాంస్కృతిక రంగ ప్రతినిధులు పాల్గొన్నారు.




# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

రైజ్ హర్--2026 మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్--26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి "పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలకు 50







శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను మరింత బలోపేతం చేస్తూ మహిళల్లో పొదుపు, స్వయం ఉపాధి, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు జీవితాంతం నిత్య విద్యార్థులుగా నేర్చుకుంటూ ముందుకు సాగాలని, ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను చాటుకుని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (౧+××జ) చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇండస్ట్రియల్ కామర్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్,౹వీజు౹ూ రవి, ౹దీ× లీడ్ డిస్టిక్ మేనేజర్ మూర్తి,వి హబ్ డైరెక్టర్ జావేద్ అక్తర్ షేక్ ,౹ూ×జజ ప్రెసిడెంట్ నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట




# వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7

**టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10**

**వన్డే, టి20 ప్రపంచకప్‌లలో కీలక మార్పులు**

**వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ నుంచి అమలు**

రాబోయే ఐసీసీ టోర్నీల ఫార్మాట్లలో కీలక మార్పులు చూడబోతున్నాం. 2027 వన్డే ప్రపంచకప్‌లో సెమీస్‌కు ముందు సూపర్-7 దశ జరగనుంది. 2028 టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8కు బదులు సూపర్-10 నిర్వహించనున్నారు. టోర్నీలపై ఆసక్తిని జట్ల మధ్య పోటీని పెంచేందుకు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నామని ఐసీసీ తెలిపింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో 10 జట్లు పోటీపడగా.. వచ్చే ఏడాది 14 జట్లు తలపడనున్నాయి. 10 జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధిస్తాయి. క్వాలిఫయర్స్ ద్వారా మరో నాలుగు జట్లు ఎంపికవుతాయి. 11వ స్థానంతో ప్రపంచకప్‌నకు వచ్చే జట్టు.. నేరుగా గ్రూప్ దశలో తలపడుతుంది. 12, 13, 14వ స్థానాలతో టోర్నీకి అర్హత సాధించిన జట్లు గ్రూప్ దశకు ముందు 'సూపర్ సిరీస్' రౌండ్ ఆడతాయి. ఇందులో అగ్రస్థానం దక్కించుకున్న టీమ్ గ్రూప్ దశకు అర్హత సాధిస్తుంది. గ్రూప్ దశలో 12 జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి 3 జట్లు, మొత్తంగా నాలుగో ఉత్తమ టీమ్ సూపర్-7 దశకు చేరుకుంటాయి. అక్కడ రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడి టాప్-4లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరుకుంటాయి. సంయుక్త ఆతిథ్య దేశాలుగా దక్షిణాఫ్రికా, జింబాబ్వే నేరుగా ప్రపంచకప్‌నకు అర్హత పొందుతాయి. నమీబియా అసోసియేట్ దేశం కావడంతో అర్హత టోర్నీ ఆడాల్సివుంటుంది. దక్షిణాఫ్రికా, జింబాబ్వే కాకుండా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 8 ఉత్తమ జట్లు టోర్నీకి అర్హత పొందుతాయి. టీ20 ప్రపంచకప్‌లో సూపర్-8 విధానానికి బదులు సూపర్-10ను ప్రవేశపెట్టింది ఐసీసీ. మొదట 20 జట్లను అయిదు గ్రూపులుగా విభజిస్తారు. ప్రతి గ్రూప్ నుంచి రెండు టీమ్‌లు సూపర్-10 దశకు చేరుకుంటాయి. ఇక్కడ అయిదేసి జట్లు రెండు గ్రూపులుగా విడిపోతాయి. ప్రతి గ్రూప్ నుంచి అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు నేరుగా సెమీస్‌కు చేరుతాయి. మిగతా రెండు బెర్తుల కోసం 2వ స్థానంలో ఉన్న జట్లు ప్రత్యర్థి గ్రూప్‌లోని మూడో స్థానంలో ఉన్న టీమ్‌లను ఢీకొంటాయి. ఇందులో గెలిచిన జట్లు సెమీస్ చేరుకుంటాయి. 2028లో జరిగే టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది.

# ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అర్జెంటీనా



ఫిఫా ప్రపంచకప్ 2026 సెమీఫైనల్‌లో అర్జెంటీనా అద్భుతం చేసింది. ఓటమి అంచుల్లో నిలిచిన దశ నుంచి ఊహించని రీతిలో పుంజుకుని, చివరి ఏడు నిమిషాల్లో రెండు గోల్స్ కొట్టి ఇంగ్లాండ్‌పై 2-1 తేడాతో చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో అర్జెంటీనా బ్లాక్‌బస్టర్ విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లగా.. సుదీర్ఘకాలం తర్వాత వరల్డ్ కప్ ఫైనల్ చేరాలనే ఇంగ్లాండ్ కల మరోసారి చెదిరిపోయింది. ఫైనల్లో అర్జెంటీనా, స్పెయిన్ తలపడనున్నాయి. మ్యాచ్ తొలి సగభాగంలో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. మొదటి హాఫ్‌లోనే ఏకంగా 19 ఫౌల్స్ నమోదయ్యాయంటే మ్యాచ్ ఎంత ఉత్కంఠగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే, మ్యాచ్ 55వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు ఆంథోనీ గోర్డాన్ అద్భుత గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. మోర్గాన్ రోజర్స్ కుడి వైపు నుండి అందించిన సూపర్ క్రాస్‌ను గోర్డాన్ గోల్‌గా మలిచాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ పూర్తి నియంత్రణలో ఉన్నట్లు కనిపించింది. అర్జెంటీనా దాడులను ఇంగ్లాండ్ గోల్‌కీపర్ జోర్డాన్ పిక్‌ఫోర్డ్ అద్భుతమైన సేవ్‌లతో అడ్డుకున్నాడు. మ్యాచ్ ముగియడానికి కేవలం ఐదు నిమిషాల సమయం మాత్రమే ఉన్న దశలో అర్జెంటీనా ఆట స్వరూపాన్నే మార్చేసింది. 85వ నిమిషంలో ఎంజో ఫెర్నాండెజ్ డి బాక్స్ వెలుపల నుండి కొట్టిన సంచలన లాంగ్-రేంజ్ షాట్ నేరుగా గోల్ పోస్ట్‌లోకి దూసుకెళ్లి స్కోరును 1-1తో సమం చేసింది. దీంతో ఇంగ్లాండ్ ఒక్కసారిగా ఒత్తిడిలో పడిపోయింది. ఇక 92వ నిమిషంలో (ఇంజ్యురీ టైమ్) లియోనెల్ మెస్సీ తన మేధావితనాన్ని ప్రదర్శించాడు. మెస్సీ అందించిన క్లాసిక్ క్రాస్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ లౌటారో మార్టినెజ్ హెడర్ ద్వారా గోల్‌గా మలిచి అర్జెంటీనాకు 2-1తో తిరుగులేని ఆధిక్యాన్ని అందించాడు. ఈ గోల్‌తో అర్జెంటీనా ఆటగాళ్లు, అభిమానులు సంబరాల్లో మునిగిపోగా.. ఇంగ్లాండ్ ఆటగాళ్లు దిగ్భ్రాంతికి గురయ్యారు. అంతటా గట్టి మార్కింగ్‌లో ఉన్నప్పటికీ, కెప్టెన్ మెస్సీ రెండు అసిస్ట్‌లతో (గోల్స్ చేయడంలో సహకారం) అర్జెంటీనాను ఒంటిచేత్తో ఫైనల్‌కు నడిపించాడు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




# ప్రభాస్ ఫౌజీ డిసెంబర్ 3న లాక్

ప్రభాస్ హీరోగా వస్తోన్న ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయ్యింది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఫౌజీ' సినిమా కోసం ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా టీమ్ వారికి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది. ఈ చిత్ర విడుదల తేదీ ప్రకటించింది. డిసెంబర్ 3న 'ఫౌజీ' విడుదల కానున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్ పంచుకుంది. 'అజ్ఞాతపర్వం ముగిసింది.. ఇక తిరుగుబాటు మొదలైంది..' అంటూ పంచుకున్న ఆ పోస్టర్‌లో '1932 నుంచి మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు' అని రాసి ఉన్న స్టాంప్ ఆకట్టుకుంటోంది. ఇందులో ప్రభాస్ మునుపెన్నడూ చూడని లుక్‌లో కన్పించాడు. యుద్ధంలో ఒంటి నిండా రక్తంతో, తుపాకీపై చేయి పెట్టి కూర్చొని ఉన్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ప్రభాస్‌కు జోడీగా ఇమాన్వి నటిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ చివరి దశలో ఉంది. 75 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రంలో మరో మూడు యాక్షన్ ఘట్టాలతో పాటు కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కించాల్సి ఉంది. ఇక ఈ సినిమా నుంచి త్వరలోనే ఓ లిరికల్ సాంగ్‌ను కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

# మూడేళ్లుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా

**నన్ను ధైర్యంగా నిలబెట్టింది నా భార్యనే: అఖిల్**

మూడేళ్లుగా ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నానని.. తన భార్య జైనబ్ వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు నటుడు అఖిల్. ఆయన ప్రధానపాత్రలో నటించిన 'లెనిన్' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరులో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి కృతజ్ఞతలు చెప్పిన అఖిల్ తన కుటుంబం గురించి మాట్లాడారు. నేను జైనబ్‌ను ఇంట్లో బంగారు తల్లి అని పిలుస్తాను. మూడేళ్లుగా నేను బాధలో ఉన్నప్పుడు నా పక్కనే ఉంటూ నన్ను ఎంతో సపోర్ట్ చేసింది. నాకు గైడ్‌లా ఉంటూ ధైర్యాన్నిచ్చింది. ఇక, లెనిన్ విడుదలైన అనంతరం జరిగిన ఈవెంట్‌లో నేను నాన్నను హగ్ చేసుకున్నాను. అందులోనే నేను పదేళ్లుగా దాచుకున్న ఎమోషన్స్ అన్నీ బయటకు వచ్చాయి. ఇన్నేళ్లలో నాన్న నన్ను ఒక్కసారి కూడా తిట్టలేదు. నిరుత్సాహపర్చలేదు. నాకు సర్వస్వం ఆయనే. ఒక స్నేహితుడిలా ఈ జర్నీలో తోడుగా ఉన్నాడు. 'లెనిన్'ను తన భుజాలపై మోశాడు. అక్కినేని అభిమానులకు మంచి సినిమాను అందించాలనే తపనతో వర్క్ చేశాడు' అని అఖిల్ చెప్పారు. ఇక అభిమానుల గురించి మాట్లాడుతూ.. 'ఎన్నో జన్మల పుణ్యం చేస్తే ఇలాంటి అభిమానులు దొరుకుతారు. ఫ్యాన్స్ కోసం అయినా హిట్ కొట్టాలని మా ఆవిడతో ఎప్పుడూ చెప్పేవాడిని. నన్ను నమ్మిన ప్రేక్షక దేవుళ్లందరికీ ఒక్కటే మాట చెబుతున్నాను. నేనేం కాలర్ ఎగరేయను.. విజయం సాధించాం అని గర్వపడను. ఇప్పటి నుంచి నా కొత్త ప్రయాణం మొదలవుతోంది. నేను చేయాలనుకుంటున్న యుద్ధాన్ని ప్రశాంతంగా చేస్తానని అన్నారు.



# 23న జననాయగన్ రిలీజ్... పోస్టర్ విడుదల

తమిళనాడు ముఖ్యమంత్రి, కథానాయకుడు విజయ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఆఖరి చిత్రం 'జన నాయగన్'. ఈ ఏడాది సంక్రాంతికే థియేటర్లలో విడుదల కావాల్సిన ఈ చిత్రం సెన్సార్ సమస్య కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ చిత్రాన్ని ఈ నెల 23న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. ఈ మేరకు ఇన్‌స్టాలో ఓ పోస్టర్‌ని ఆవిష్కరించింది. 'అగ్ని పరీక్షలో నిలిచి.. కాలం మలిచిన రూపం.. పోరాటం ఎంత కఠినంగా ఉంటే.. విజయం అంత ఘనంగా ఉంటుంది' అనే వ్యాఖ్యల్ని జోడించింది. హెచ్.వినోద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మించారు. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు కీలకపాత్రలో నటించింది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434